Regd. No. H 18.

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 9-10-70

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 40

"HIMALEX"
FRIZIDOR
For immediate sale
Prize Rs. 1000/-
For cash or on easy instalment basis.
Please contact:
A. Madhusudanareddy
Banker & Financier,
Nagulamitta Road,
NELLORE-1.
Phone: 330.

9-10-70 శుక్రవారంనుండి
ఉదయం ఆటతో ప్రారంభం
నెల్లూరు శ్రీ లీలామహల్లో

FLAREUP
(ఫ్లేరప్)

గూఢచారి కలర్ చిత్రం

'డీ రికగ్నిషన్' తర్వాత 'రికగ్నిషన్'!

# ఎన్. సి. కి కొత్త పదవి?

# మంత్రి సంజీవరెడ్డికి రవాణా శాఖ?

## 'ఊస్టింగులు-పోస్టింగులు'-సమాధానం

ఒక్కో టైంలో ఒక్కోమాట ఎక్కువగా పరిచయం మవుతుంటుంది. సంస్థానాధీశుల కోరలు పీకివేయడాన్ని నాజూగ్గా 'డీ రిక గ్నిషన్' అన్నారు. ఆ మాటను పట్టుకొని నెల్లూరులో ఒకమిత్రుడు జి. ప. కు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి దూరంకావ డాన్నికూడా 'డీ రికగ్నిషన్' అన్నారు. ఆ 'డీ రికగ్నయిజ్' చేయబడిన చంద్ర శేఖరరెడ్డి ఇప్పుడు 'రికగ్నయిజ్' కాబో తాడా అనే వదంతులు వ్యాపించాయి. ఈ వదంతులు ఈరోజు కాదు, ఆయన ఛేర్మెన్ పదవినుండి దిగిపోయిన నాటినుండీ వున్నాయి.

ఇంతవరకు ఈ వదంతులను కేవలం పూహాగానాల క్రిందనే పరిగణిస్తూ వచ్చాం. చంద్రశేఖరరెడ్డిమీద సానుభూతితో జరుగు తున్న పూహాగానాలే అనుకున్నాం. కాని పుకార్లకు, పూర్తిగాకాకపోయినా, కొంతైనా ఆధారమున్నదేమోననిఇప్పుడనిపిస్తున్నది. చంద్రశేఖరరెడ్డి జిల్లాకు సంబంధించినంత వరకు సంజీవరెడ్డితో సరిగా లేకపోయినా, గోపాలకృష్ణారెడ్డితో బాగలేకపోయినా; ముఖ్యమంత్రితో మాత్రం మామూలుగానే వుంటున్నట్లున్నాడు. అప్పుడప్పుడు హైద్రాబాదుకు పోవడం, ముఖ్యమంత్రిని దర్శించుకోవడం, దణ్ణం పెట్టుకోవడం, తిరిగిరావడం జరుగుతున్నది. ముఖ్యమంత్రి కూడా చంద్రశేఖరరెడ్డిగారితో పూర్వపు సంబంధాన్నే కొనసాగిస్తున్నట్లున్నది. ఈ కలసుకోవడంలో, మాట్లాడడంలో, ముఖ్య మంత్రినుండి వచ్చిన సానుభూతిపూర్వక మైనమాటేమైనా ఈ వదంతులకు, పూహా గానాలకు కారణమేమో ననిపిస్తున్నది. మొత్తానికి చంద్రశేఖరరెడ్డికి పునరావాసం కల్పించాలనే సంకల్పం ఏదో ముఖ్య మంత్రిలో వున్నదని కొందరు పసికట్టారు.

జిల్లా అర్. టి. ఎ. సభ్యత్వం చంద్ర శేఖరరెడ్డికి ఇవ్వబడవచ్చునని మొదట అనుకున్నారు. దిరిశాల రమణారెడ్డిగారు ఒంగోలుజిల్లాకు పోయినతర్వాత ఆ పదవి ఖాళీ అయింది. ఆయన రాజీనామా యిచ్చాడోలేదో కాని, ఇవ్వక తప్పదు. రమణారెడ్డిగారు నెల్లూరుజిల్లాలో వున్న ప్పుడు మాత్రం సాధారణంగా మీటింగు లకు హాజరయ్యేవారుకాదు. ఒంగోలుజిల్లాకు బదలీపై, న్యాయంగా హాజరుకాకుండా వుండవలసిన నేడుమాత్రం హాజరవు తున్నారనుకోండి! రమణారెడ్డిగారు కొత్త జిల్లాకు పోయిన వెంటనే రాజీనామా చేయ దలచారని, కాని ఆగమనే సలహాతో రాజీనామా ఇవ్వలేదని అంటారు. దీని నిజానిజాలు మాకుతెలియదు. ఈ పదవికి ఇప్పుడు దొడ్ల శేషారెడ్డి వంటివారి పేర్లు ఒకటిరెండు వినబడుతున్నవి. అడుగు పెట్టడమే శేషారెడ్డి ఈ కంపలో అడుగు పెడ్తాడా అనే సందేహం మాకున్నది. ఆ సంగతి పోనీండి:

ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో రెండు పద వులు ఖాళీగా వున్నాయట. ఒకటి ఖాదీ బోర్డు, రెండవది పంచాయతీరాజ్ ఛేంబరు. ఖాదీబోర్డులో ఇదివరకు బాగరసం వుణ్ణింది; ఇప్పుడది వుత్త పిప్పిఅంటారు. పంచాయతీరాజ్ ఛేంబర్ ఛేర్మెన్ పదవి ముఖ్యమైనదే. జీతం బత్తెం లేకపోయినా, కార్యకలాపాలకు, కాంటాక్టులకు అనువైన దంటారు. చంద్రశేఖరరెడ్డికి ఈ రెంటిలో ఏదైనా ఇవ్వబడవచ్చుననిపూహ. ఏ పద వైనా 1972 వరకేగదా! వచ్చే ఎన్నికల్లో ఆయన ఎద్దులు కట్టుకోవడమో, సైకిల్ ఎక్కడమో జరగవలసివుంటుంది గదా! ఏమైనా డైనమిక్‌గా పనిచేసే చంద్రశేఖర రెడ్డిని నిర్వ్యాపారిగా వుంచడం మాత్రం మంచిదీకాదు, న్యాయమూకాదు.

* * *

రాత్రింబవళ్ళు పనిచేయుగలిగిన శక్తి, ఓపిక, సమర్థత గలిగినవ్యక్తి శ్రీ అనం సంజీవరెడ్డి. ఆయనకు ఇప్పటివరకు మంత్రి అయినాననే సంతోషం తప్పితే, మంత్రిగా చేతినిండా పనివున్నదనే సం

—కొరవ 6 వ పేజీలో



ఇటీవల నెల్లూరు ఐ. టి. ఐ. ని సందర్శించిన కార్మికమంత్రి ఎ. సంజీవరెడ్డి ఒక పిల్లవిద్యార్థిని ఏదో ప్రశ్నిస్తూ, హుషారైన అతని జవాబుకు నవ్వుతున్నట్లున్నారు.

# సహకార విశేషాలు

## ♦ కావలి బ్రాంచి లక్షరూపాయల స్వాహాకారంలో పరారీలో వుండిన మనోహరం సరెండర్ అయ్యాడు-తక్కిన ముగ్గురికి జామీనిచ్చారు

## ♦ రిట్రెంచిమెంట్లు-అరియర్సు చెల్లింపు-బ్యాంకు స్థితి దుర్భరం!

నెల్లూరు కేంద్రసహకారబ్యాంకు కావలి బ్రాంచి లక్షరూపాయల స్వాహాకార కథా నాయకుడైన ఇన్‌చార్జి మేనేజరు శ్రీ సి. మనోహరం దాదాపు నెలరోజుల పరారీలో నుండి బయటపడి కావలికోర్టులో మొన్న 5 తేది 'సరండర్' అయ్యాడట. అడ్వొకేట్ శ్రీ వి. అనంతరామయ్యద్వారా కావలి కోర్టులో పెట్టించిన బెయిల్ అప్లికేషన్ నిరాకరింపబడినందువల్ల మనోహరం ఇప్పుడు కావలి సబ్‌జైలులో వుంటున్నాడు. ఈ దసరా సెలవుల తర్వాత, నెల్లూరు జడ్జికోర్టులో రేపు 12 తేది బెయిల్‌కు అప్పీలు చేయవచ్చు.

బ్రాంచి మేనేజరు శ్రీ డి. నారాయణ రావుకూడా అరెస్టు గావింపబడి బెయిల్ మీద విడుదలై వున్నాడు. గోవిందురెడ్డి, వెంకటసుబ్బయ్యలకుకూడా నెల్లూరు కోర్టు అప్పీలులో కండిషనల్ బెయిల్ ఇవ్వ బడింది.

ఇంకా దర్యాప్తు జరుగుతున్నది. బ్యాంకుకు జరిగిన నష్టంగూర్చి దర్యాప్తు కోసంగా ప్రభుత్వానికి ఇంకెంత ఖర్చవు తుందో?

ఏమైనా ఇంతపెద్ద మొత్తం స్వాహా జరగడం సెంట్రల్‌బ్యాంకుకు వొకపెద్ద షాక్ వంటిదనే చెప్పవల్సివుంటుంది.

సెంట్రల్ బ్యాంకు లాభాలమీద నడవడ మనేది మూడేళ్ళక్రిందటే ఆగిపోయింది. పోయినసంవత్సరం బ్యాంకుకు 2 లక్షలా చిల్లర నష్టం తేలింది. అంతకుముందు 1 లక్ష 40 వేలు నష్టం. ఇక ఈసంవత్స

—కొరవ 6 వ పేజీలో

నెల్లూరుజిల్లా పౌరులకు విజ్ఞప్తి

ద్వారక

(చంద్రభవన్ ప్రక్కన)

మఫత్‌లాల్ గ్రూపు ఆఫ్ మిల్స్,
ట్రంకురోడ్డు :: నెల్లూరు.

కాన్వెంటురకాలు అన్నిస్కూళ్లకు సంబంధించినవి మావద్దవున్నవి.

టెరికాటన్ షర్టింగ్స్, టెరీన్ సూటింగ్స్,
న్యూ డిజైన్ సారీస్.

అనేకరకములు క్రొత్తక్రొత్తగా వుత్సాహకరమైనరకములు వచ్చియున్నవి.
తప్పక దయచేయండి.

Vijey

విజె ఎంటర్‌ప్రైజస్

(వేలుమొదలియార్ పేట)

ట్రంకురోడ్డు (ఫోన్: 1058) నెల్లూరు.

మావద్ద అన్నిసైజుల స్టీలుబీరువాలు, కప్‌బోర్డులు దొరకును. ఎంతో అనుభవముగల పనివారిచేత తయారుచేయబడుచున్నవి. టిక్సో కెమికల్స్‌వారి, రస్టు రిమూవరు (జెల్లీ)తో రేకులు "డిగ్రీస్" చేయ బడి, రంగులలో ప్రసిద్ధివహించిన "గుడ్‌లాస్ నెరొలాక్ పెయింట్సు లిమిటెడ్-బొంబే" కంపెనీవారి రంగులు వాడబడుచున్నవి. ఆర్డరు మీద కోరినసైజులో బీరువాలు, ఇనుపపెట్టెలు, క్యాష్ బాక్సులు, రాకులు చేసి సకాలములో అందజేయబడును.

ప్రతి గృహిణీ తమ యింట వుంచుకోతగిన "విజె" బ్రాండు బీరువా ఒక్కటే.

Vijey Enterprises
NELLORE

